సాక్షి రంగారెడ్డి

సోమవారం ♦ 18 ♦ డిసెంబర్ ♦ 2023



దండిగా ధాన్యం

వానాకాలం సీజన్‌లో ముందస్తు సాగు చేసిన వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. 8లో▸



నియామకం

రాష్ట్రీయ వానరసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్లు మండలం పోలెపల్లికి చెందిన ప్రభాకర్‌ను నియమించారు. 8లో▸



సంకల్పయాత్ర

కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు 'వికసిత్ భారత్' సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు దామోదర్ చెప్పారు. 8లో▸

న్యూస్‌రీల్

డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్‌గా సత్తయ్య



ఇన్‌చార్జి చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శేఖర్‌రెడ్డి

యాచారం: డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్‌గా కొత్త కుర్మ సత్తయ్య నియమితులయ్యారు. డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న మనోహర్‌రెడ్డి తాండూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన డీసీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా ఉన్న సత్తయ్య డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమితులయ్యారు. బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి ఆదివారం సత్తయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పీఏసీఎస్‌లకు అధిక రుణాలు అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

జీఓ 371తో జిల్లా ఉపాధ్యాయులకు నష్టం

సేవ్ రంగారెడ్డి జిల్లా ఉద్యమ సంస్థ సభ్యులు



సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

తుర్కయంజాల్: జీఓ నెంబర్ 371 అమలుతో జిల్లాలోని ఉపాధ్యాయులకు తీవ్రం నష్టం వాటిల్లిందని సేవ్ రంగారెడ్డి జిల్లా ఉద్యమ సంస్థ కోర్ కమిటీ సభ్యులు మధుకర్ రెడ్డి, బొడ్డు రవి అన్నారు. ఆదివారం హస్తినాపురం, టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్, శంకర్ నాయక్, కె.శ్రావణ్ కుమార్, తలారి నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, గణేశ్, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల వాక్

ఖైరతాబాద్: జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ తెలంగాణ స్టేట్ సెంటర్, ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ఆధ్వర్యంలో అవగాహన వాక్ నిర్వహించారు. అవగాహన వాక్‌ను టీఎస్ రెడ్‌కో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య ప్రారంభించారు. ఇంధన పొదుపు ప్రాధాన్యంపై జానయ్య వివరించారు. ఐఈఐ చైర్మన్ డాక్టర్ జి.వెంకట సుబ్బయ్య, కార్యదర్శి కె.సీతారాం బాబు, ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ కన్వీనర్ ప్రొఫెసర్ మహ్మద్ మోయినుద్దీన్ పాల్గొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ మార్గ్ వరకు చేపట్టిన అవగాహన వాక్‌లో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ మంత్రి గారూ..



కేబీఆర్ పార్కులో వాకర్లతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వెంకటేశ్వరకాలనీ: మొన్నటి వరకు మాజీ ఎంపీగా, కాంగ్రెస్ సీనియర్ నేతగా పొన్నం ప్రభాకర్ కేబీఆర్ పార్కులో వాకింగ్‌కు వచ్చేవారు. తాజాగా ఆయన మంత్రి హోదాలో పార్కులో వాకింగ్‌కు వచ్చారు. రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం బిజీగా ఉన్న ఆయన ఆదివారం కాస్త తీరిక దొరకడంతో వాకింగ్‌కు వచ్చి స్నేహితులను కలుసుకొని పిచ్చాపాటీగా మాట్లాడారు. గత మూడు నెలల నుంచి ఆయన ఎన్నికల బిజీలో ఉండి వాకింగ్ చేయలేకపోయారు. ఇప్పుడిప్పుడే సమయం చిక్కుతుండటంతో వాకింగ్‌కు వస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో ఆయన మిత్రులు గుడ్ మార్నింగ్ మంత్రి గారూ.. అంటూ ఆప్యాయంగా పలకరించారు.

ఆ రిజిస్ట్రేషన్లపై.. ఫోకస్



సమయం ముగిశాక భూ లావాదేవీలు!

- రెవెన్యూ, ఇంటెలిజెన్స్ సహకారంతో గత ఆరు నెలల వివరాల సేకరణ
- పేదల భూములు కొల్లగొట్టిన వారిపై చర్యలకు రంగం సిద్ధం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: రెవెన్యూ వ్యవస్థలోని లొసుగులను ఆసరాగా తీసుకుని ఖరీదైన భూములను కొల్లగొట్టిన పెద్దలు, వారి బినామీలకు ఉచ్చు బిగించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ధరణి వేదికగా సాయంత్రం ఆరు గంటల తర్వాత జరిగిన పలు భూ లావాదేవీలపై ఆరా తీస్తోంది. జిల్లా పరిధిలోని మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్, భూదాన్, వక్ఫ్, దేవాదాయ భూములు, నిషేధిత జాబితా నుంచి తొలిగించిన భూములు, వాటి రిజిస్ట్రేషన్ల వివరాలను సమర్పించాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదేశించినట్లు తెలిసింది. జిల్లా పరిధిలోని వ్యవసాయ భూముల క్రయవిక్రయాలకు సంబంధించి రోజుకు సగటున వేయి నుంచి 1200 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు అంచనా. అయితే పట్టా భూముల విషయంలో సమస్య లేదు. కానీ వివాదాస్పద అసైన్డ్, భూదాన్, సీలింగ్, ప్రభుత్వ భూముల విషయంలోనే సమస్య అంతా. రియల్టర్లు వీటికి క్షేత్రస్థాయి నుంచి అనుకూల రిపోర్టులు ఇప్పించుకుని, ధరణిలో వాటిని నిషేధిత జాబితా నుంచి ఎత్తివేయిస్తున్నారు. ఆ తర్వాత గుట్టుగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు.

అప్పన్లే అక్రమార్కులకు ఆసరా

భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'ధరణి' లోని పలు ఆప్షన్లను ఆసరాగా తీసుకుని అధికారులు వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత ప్రభుత్వంలోని కొంత మంది అక్రమార్కులు శంకర్‌పల్లి, శేరిలింగంపల్లి, గండిపేట్, మొయినాబాద్, మహేశ్వరం, బాలాపూర్, శంషాబాద్, హయత్‌నగర్ మండలాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు చెందిన ఖరీదైన భూములపై కన్నేసి వాటిని నిషేధిత జాబితాలో చేర్పించి రైతులను ఇబ్బంది పెట్టారు. అనంతరం ఆ భూములను రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. ఆ తర్వాత వాటిని నిషేధిత జాబితా నుంచి ఎత్తివేసిన భూములపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. గత ఆరు నెలల్లో జరిగిన ఈ తరహా రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. ఇందుకు రెవెన్యూ వర్గాలతో పాటుగా ఇంటెలిజెన్స్ వర్గాల సహకారం తీసుకుని అక్రమాలను వెలికితీసే పనిలో ఉన్నారు. ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్, భూదాన్, దేవాదాయ శాఖ భూములను క్రమబద్ధీకరించుకుని, గుట్టుగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న అక్రమార్కులను, వారికి సహకరించిన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

అర్ధరాత్రి అక్రమ రిజిస్ట్రేషన్లు

ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేయాలంటే ముందే ధరణిలో స్లాట్‌బుక్ చేసుకోవాలి. ఎంపిక చేసిన తేదీన నిర్దేశించిన సమయానికి చేరుకున్న వారికి భూములను రిజిస్ట్రేషన్ చేయాలి. కానీ జిల్లాలోని కొంత మంది తహసీల్దార్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 10.30నుంచి సాయంత్రం 4గంటల మధ్యలోనే పూర్తి చేయాల్సిన రిజిస్ట్రేషన్లను అర్ధరాత్రి వరకు చేస్తున్నారు. శంకర్‌పల్లి మండలం టంగుటూరు, చేవెళ్ల మండలం వీర్లపల్లి రెవెన్యూ పరిధిలోని పలు భూములతో పాటు, శంకర్‌పల్లి మండలం కొండకల్ బీలాదఖ్లా భూములను కార్యాలయం సమయం ముగిసిన తర్వాత రిజిస్ట్రేషన్లు చేశారు. వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో తహసీల్దార్ ఉద్దేశ పూర్వకంగానే సెలవులో వెళ్లి, డిప్యూటీ తహసీల్దార్లతో గుట్టుగా రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కొన్ని కార్యాలయం సమయం ముగిశాక చేస్తే మరికొన్ని ఉదయం 7గంటలకే వచ్చి సంతకాలు పెట్టి వెళ్తుండడం గమనార్హం. కొత్తూరు మండలం పెంజర్ల వివాదాస్పద భూములకు రాత్రి సమయంలో రిజిస్ట్రేషన్లు చేసేందుకు యత్నించగా బాధితులు గుర్తించి ఆందోళనకు దిగడంతో ఆ భూముల రిజిస్ట్రేషన్లు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

క్రమబద్ధీకరణపై నజర్

జీఓ నంబర్ 59 కింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ జాబితాను సైతం అందజేయాలని కొత్త సర్కారు ఆదేశించినట్లు తెలిసింది. గండిపేట్, శేరిలింగంపల్లి, మొయినాబాద్, శంకర్‌పల్లి, హయత్‌నగర్, బాలాపూర్, మహేశ్వరం, కొత్తూరు, శంషాబాద్ మండలాల పరిధిలోని 500 గజాలకుపైగా భూమిని క్రమబద్ధీకరణ చేసుకున్న వారి వివరాలను ఆరా తీస్తున్నారు. దీంతో జిల్లా రెవెన్యూ అధికారులు అయా మండలాల్లో ఇప్పటి వరకు క్రమబద్ధీకరించిన విలువైన భూముల వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.



స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

సభాపతికి ఘన స్వాగతం

చేవెళ్ల: శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌కు చేవెళ్లలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని మోడల్ కాలనీ వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, సర్పంచ్ శైలజ, పీఏసీఎస్ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో స్పీకర్‌కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, నియోజకవర్గం సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, అంబేడ్కర్ అవార్డు గ్రహీత నారాయణదాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత, సరిత, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ నాయకులు రామస్వామి, ప్రభులింగం, సుధాకర్‌గౌడ్, మంజుల వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కాశీవిశ్వనాథుడి కల్యాణోత్సవంలో స్పీకర్

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయం సమీపంలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, చిలుకూరు మాజీ సర్పంచ్ వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు స్పీకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ ప్రసాద్‌కుమార్‌కు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, పామెన భీంభరత్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, ఎంపీటీసీ రాంరెడ్డి, నాయకులు బస్వరాజు, భిక్షపతి, ప్రభు, రాజు, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు. మండలానికి చెందిన పార్టీ మహిళా నేత పుష్పలత స్పీకర్ నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో ప్రజాపాలన



ఆమనగల్లు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించడంతో నగరంలోని ఆయన నివాసంలో ఆదివారం ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం శాఖల వారీగా శ్వేతపత్రాలు విడుదల చేయనున్నారన్నారు. ఫార్మాసిటీ రద్దు చేసి మెగా టౌన్‌షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షుడు బట్టు కిషన్‌రెడ్డి, నాయకులు సోమయ్య, మల్లయ్య, జంగయ్య, శేఖర్, ఓంప్రకాశ్‌రెడ్డి, రఘురాములు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి

కడ్తాల్: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ముస్లింలు ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కసిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, మసీద్ కమిటీ అధ్యక్షుడు రఫూఫ్, ఉపాధ్యక్షుడు జావీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కౌలు కష్టం తీరేనా..?

కౌలు రైతులు కష్టించి సాగు చేస్తున్నా ప్రతిఫలం దక్కడం లేదు. సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు అందడం లేదు. సర్కారు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. దీంతో సాగు సమయంలో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ శాతం పంటలు తీసే కౌలు రైతులకు తగిన గుర్తింపు లేక ఆవేదన చెందుతున్నారు.



సర్కారు సాయం అందక ఇబ్బందులు

- రుణాలకు, సంక్షేమ ఫలాలకు దూరం
- కొత్త ప్రభుత్వంపైనే కోటి ఆశలు



షాబాద్: వ్యవసాయమే జీవనాధారంగా బతికే కౌలు రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం అందించే ఏ పథకాలు సైతం పొందలేక ఇబ్బందిపడుతున్నాడు. పంట పెట్టుబడి, రుణ సాయం, నష్టపరిహారం ఏ ఒక్కటీ వారికి అందడం లేదు. కౌలుకు తీసుకుని సాగు చేసిన పంటలు నష్టానికి గురైతే ప్రభుత్వం నుంచి సాయం పొందలేక దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నాడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కౌలు రైతుకు ఎలాంటి సాయం అందలేదు. భూములున్న రైతులకే రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు అమలు చేసింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా అండగా నిలుస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కరుణించేనా.?

అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కౌలు రైతుకు కాంగ్రెస్ అండగా ఉంటానని భరోసా ఇచ్చింది. తాము అధికారంలోకి రాగానే పెట్టుబడి సాయం కింద ఏడాది రూ.12 వేలు అందిస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అధికారం చేపట్టింది. ఈ ప్రభుత్వంపై కౌలు రైతు గంపెడాశలు పెట్టుకున్నాడు. అయితే ప్రభుత్వం ఏర్పడి 15 రోజులవుతున్నా కాంగ్రెస్ హామీపై నేతలు, అధికారులు నోరు మెదపడం లేదు. కౌలు రైతుకు అందిస్తామన్న సాయాన్ని త్వరగా అందించి అప్పుల ఊబిలో కూరుకుపోయిన తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

కౌలు ధరలు పిరం

ఒక ఎకరా కౌలుకు తీసుకోవాలంటే రైతు తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. నల్లరేగడి భూమికి ఎకరాకు సుమారు రూ.15వేల నుంచి రూ.18 వేల కౌలు అవుతుంది. బోరు మోటర్ కింద భూమి ఎకరాకు రూ.20వేల వరకు చెల్లిస్తున్నారు. ఏటేటా కౌలు ధరలు పెరుగుతున్నాయి. దీనికి తోడు పెట్టుబడి భారమవుతోంది.

అప్పుల ఊబిలోకి..

ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంటను ప్రకృతి దెబ్బతీస్తే ఆ నష్టాన్ని భరించే రైతుల బాధ వర్ణనాతీతం. పెట్టుబడి చేతికి రాక చివరకు కౌలు రైతు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందుల్లో చితికిపోవాల్సిందే. ఒకవేళ పంట చేతికొచ్చినా గిట్టుబాటు ధర లభించక నెత్తికి చేతులు పెట్టాల్సిందే. మండల పరిధిలోని కౌలు రైతులు ఎక్కువగా పత్తి పంటను సాగు చేస్తుంటారు. ప్రస్తుతం పత్తి దిగుబడి సగానికి పైగా తగ్గడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని వాపోతున్నారు.

నిబంధనల ప్రకారమే..



ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పట్టాదారులకు పెట్టుబడి సాయం మంజూరు చేస్తున్నాం. వారికే బీమా అందుతుంది. కౌలు రైతులకు సాయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మార్గదర్శకాలు రాగానే అమలు చేస్తాం

– వెంకటేశం, మండల వ్యవసాయాధికారి, షాబాద్

ప్రభుత్వం ఆదుకోవాలి



కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. భూములు లేకనే కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాం. మాకు ప్రభుత్వ పథకాలు, పంట నష్టపరిహారం మంజూరు చేయాలి.

– బి.కిష్టయ్య, కౌలు రైతు, లక్ష్మరావుగూడ

గుర్తింపు కార్డులు ఇవ్వాలి



కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. వాటిపై పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం మంజూరయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బ్యాంకులో రుణాలు అందించాలి.

– ఎ.పర్వతాలు, కౌలు రైతు, అంతిరెడ్డిగూడ

కేబీఆర్ పార్కు ఎంట్రీ పాస్‌ల రుసుము పెంపు

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని ప్రతిష్టాత్మక కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ వనంలో వాకర్లు తమ వార్షిక ఎంట్రీ పాస్‌లను రెన్యూవల్ చేయించుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారి సూచించారు. ఈ మేరకు పార్కు ప్రధాన ద్వారం వద్ద నోటీసు ఉంచారు. 2024 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 18 నుంచి జనవరి 3వరకు వార్షిక ఎంట్రీ పాస్‌ల రెన్యూవల్ ఆన్‌లైన్‌లో చేయించుకోవచ్చని.. కేబీఆర్ పార్కు వెబ్‌సైట్‌లో ఈ అవకాశాన్ని కల్పించామన్నారు. కాగా.. పార్క్ ఎంట్రీ ఫీజులను పెంచుతూ జీఓ జారీ చేశారు. నెలవారీ పాసుల రేటు రూ.770 ఉండగా.. రూ.850కి పెంచారు. వార్షిక జనరల్ పాసు రేటు రూ.2,750 ఉండగా రూ.3,100కు పెంచారు. వార్షిక సీనియర్ సిటిజన్ పాసు రూ.1,850 ఉండగా రూ.2,100 చేశారు. పెంచిన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయన్నారు.

దశదిన కర్మ



ప్రేమ, అనురాగం, ఆప్యాయతలను పంచిన మీరు మా నుండి దూరమై దైవసన్నిధికి చేరినారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తూ...

బాధాతప్త హృదయాలతో...

భార్య: పల్లె నిర్మలమ్మ

కుమారులు - కోడళ్ళు

పల్లె గోపాల్ గౌడ్ - మంజుల

పల్లె శ్రీహరి గౌడ్ - సోని

పల్లె శ్రీనివాస్ గౌడ్ - సంధ్య

కూతురు - అల్లుడు

తోపు సుజాత-నర్సింగ్‌రావు గౌడ్

మనుమలు, మనుమరాండ్రు:

పల్లె చేతన్‌కుమార్ గౌడ్, పల్లె వినయ్‌కుమార్ గౌడ్, పల్లె లోకేష్ గౌడ్, పల్లె ప్రీతంగౌడ్, తోపు స్వప్న, తోపు సత్యశివకుమార్ గౌడ్

కీ॥శే॥ పల్లె సుదర్శన్ గౌడ్ గారు

మరణం: 10-12-2023

ఆదిభట్ల మున్సిపాలిటీ

కార్యస్థలం: తేది: 18-12-2023 సోమవారం రోజున కల్వకోల్ భూపాల్‌రెడ్డి ఫంక్షన్ హాల్, ORR ప్రక్కన, కొంగరకలాన్ రోడ్‌లో జరుపబడును.

స్పీకర్‌కు శుభాకాంక్షలు

శంషాబాద్‌: తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి, వికారాబాద్‌ జిల్లా వికారాబాద్‌ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఆదివారం పీసీసీ ఎస్సీసెల్‌ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్‌ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పీకర్‌తో కొద్దిసేపు వారు ముచ్చటించినట్లు సమాచారం. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



• HANAMKONDA • PARKALA • SHADNAGAR • JAMMIKUNTA • BHADRACHALAM • SADASHIVPET • VIKARABAD • MAHABUBABAD • PALVANCHA
www.kasamfashion.com
/kasamfashions

దండిగా ధాన్యం

అరుగాలం చెమటోడ్చి పండించిన పంటను విక్రయించేందుకు అన్నదాతలు మార్కెట్‌ బాట పట్టారు. వ్యాపారులు (కమీషన్‌ ఏజెంట్లు) అధిక ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండటంతో రైతులకు సిరుల పంట పండింది. దీంతో దిగుబడిని వారికే అమ్ముతున్నారు. ఇక రికార్డు స్థాయిలో ధాన్యం తరలి వస్తుండటంతో.. మార్కెట్‌ యార్డు కళకళలాడుతోంది.

షాద్‌నగర్‌ మార్కెట్‌కు తరలిస్తున్న రైతులు

- గతేడాది కంటే మెరుగైన ధర
- రికార్డు స్థాయిలో వరి కొనుగోళ్లు
- ఇప్పటి వరకు 1.44లక్షల క్వింటాళ్ల సేకరణ



షాద్‌నగర్‌ మార్కెట్‌ యార్డుకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం

షాద్‌నగర్‌: వానాకాలం సీజన్‌లో ముందస్తు సాగు చేసిన వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోతలు ముగిసిన అనంతరం రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, వెంటనే మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నారు. అయితే ప్రభుత్వం వరికి కనీస మద్దతు ధరను సాధారణ రకానికి రూ.2,183, గ్రేడ్‌ ఏ రకానికి రూ.2,203లుగా నిర్ణయించింది. అయినప్పటికీ.. వ్యాపారులు (కమీషన్‌ ఏజెంట్లు) రైతుల నుంచి క్వింటా ధాన్యానికి రూ.3వేల నుంచి రూ.3,409 చెల్లిస్తున్నారు. దీంతో కర్షకులు ప్రైవేటు వారికే ధాన్యం విక్రయించేందుకు మక్కువ చూపుతుండటం గమనార్హం.

రోజుకు పదివేల క్వింటాళ్లు

సాధారణ ఎన్నికలు ముగిసీ ముగియగానే.. అనేక ప్రాంతాల్లో రైతులు వరి కోతలను మొదలు పెట్టారు. దీంతో షాద్‌నగర్‌ మార్కెట్‌ యార్డుకు దండిగా ధాన్యం తరలివస్తోంది. అక్టోబర్‌ నుంచి మార్కెట్‌లో వరి కొనుగోళ్లను ప్రారంభించగా.. పది రోజుల నుంచే ధాన్యం అధికంగా వస్తోంది. కాగా.. ఇప్పటి వరకు మార్కెట్‌కు 5,64,603 బస్తాల ధాన్యం (సుమారు 1,44,770 క్వింటాళ్లు) వ్యాపారులు కొనుగోలు చేశారు. రోజుకు పదివేల క్వింటాళ్ల వరకు ధాన్యం దిగుమతి అవుతోందని మార్కెట్‌ అధికారులు తెలిపారు.

మహబూబ్‌నగర్‌ నుంచి..

స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన రైతులే కాకుండా.. చేవెళ్ల సెగ్మెంట్‌ షాబాద్‌, మహబూబ్‌నగర్‌ జిల్లా బాలానగర్‌, రాజాపూర్‌ తదితర ప్రాంతాల నుంచి రైతులు ధాన్యాన్ని తీసుకొస్తున్నారు. అయితే మండల వ్యవసాయ అధికారులు.. రైతులు ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేశారు అన్న విషయాలను ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అందులో లేని రైతుల వివరాలను మార్కెట్‌ యార్డులో పొందుపరుస్తున్నారు.

మంచిధర పలుకుతోంది..



మూడు ఎకరాల భూమిలో వరిని సాగు చేశాను. 200 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. తినడానికి కొంత తీసుకొని, మిగితాది విక్రయించాను. తమ పంటను వ్యాపారులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. సంతోషంగా ఉంది.

– అంజనేయులు, రైతు, శేరిగూడ, షాబాద్‌

రూ.వెయ్యి అదనం



గత సీజన్‌లో ధాన్యానికి ఆశించిన ధర లేదు. ఈ సీజన్‌లో మంచి రేటు పలుకుతోంది. క్వింటాకు రూ.వెయ్యి వరకు అదనంగా వస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే వ్యాపారులు ఎక్కువ చెల్లిస్తున్నారు. దీంతో దిగుబడిని వారికే విక్రయిస్తున్నాం.

– హన్మంతు, రైతు, లింగారెడ్డిగూడ, ఫరూఖ్‌నగర్‌ మండలం

భారీగా తీసుకొస్తున్నారు..



కొన్ని రోజులుగా మార్కెట్‌ యార్డుకు రైతులు భారీగా ధాన్యం తీసుకొస్తున్నారు. వ్యాపారులు ఇప్పటి వరకు 1లక్షా 44వేల క్వింటాళ్లకు పైగా కొనుగోలు చేశారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం.

– శ్రీనివాస్‌, సెక్రటరీ, షాద్‌నగర్‌ మార్కెట్‌ యార్డు

ఊరూరా ‘వికసిత్‌ భారత్‌’ సంకల్ప్‌యాత్ర

చేవెళ్ల: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఊరూరా ‘వికసిత్‌ భారత్‌’ సంకల్ప్‌యాత్ర జరుగుతోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల డివిజన్‌ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ దామోదర్‌, మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ రత్నంలు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సర్పంచ్‌ శైలజ ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా వారి సౌజన్యంతో ‘వికసిత్‌ భారత్‌’ను వ్యవసాయ, మహిళా సమాఖ్యలు, ఆరోగ్యవైద్యశాఖ తరుపున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్‌ భారత్‌ పథకానికి అర్హులైన 50 మందికి ఆయుష్మాన్‌ కార్డులను అందజేశారు. ఆయుష్మాన్‌తో పేదలకు అందించే వైద్య చికిత్స గురించి అవగాహన కల్పించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ యాత్ర ద్వారా ప్రచారం చేస్తోందని, అర్హులైన వారికి ప్రధాన మంత్రి ఆవాస్‌ యోజన, పీఎం కిసాన్‌ సమ్మాన్‌ నిధి, ఫసల్‌ బీమా యోజన, పోషణ్‌ అభియాన్‌, ఉజ్వల్‌ యోజన, ఆయుష్మాన్‌ భారత్‌, పీఎం గరీబ్‌ కల్యాణ్‌ అన్నయోజన తదితర పథకాలు అందే విధంగా చూడనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు బాలకృష్ణ, డీఈఓ రాఘవేందర్‌, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్‌లు, బ్యాంక్‌ మేనేజర్‌, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సంకల్ప్‌యాత్రలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్‌. రత్నం

బోరు మోటార్ల వైరు చోరీ

మొయినాబాద్‌: రాత్రి వేళలో కొందరు దుండగులు ఇరవై వ్యవసాయ బోరుమోటార్ల కేబుల్‌ వైర్లను దొంగిలించారు. ఈ సంఘటన మండల పరిధి తోలుకట్టలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. గ్రామ సమీపంలో కొందరు దుండగులు బోరు మోటార్ల కేబుల్‌ వైర్లు కత్తిరించుకుపోయారు. స్టార్టర్‌ బాక్స్‌ నుంచి బోరులోకి ఉండే కేబుల్‌ వైర్‌లో రాగి తీగలు ఉండగా.. వాటికోసం దొంగలు కేబుల్‌ తీగలను చోరీకి తెగబడ్డారు. గ్రామానికి చెందిన బొక్క వెంకట్‌రెడ్డి, భుజంగరెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కృష్ణ, సురేష్‌, వెంకటేశ్‌ తదిరత రైతులకు చెందిన వ్యవసాయ బోర్ల వైర్లను అపహరణకు గురయ్యాయి. రైతుల ఫిర్యాదు అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా.. రెండు నెలల క్రితం కనకమామిడి, సజ్జన్‌పల్లి గ్రామాల్లో దొంగలు.. విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగితీగలు చోరీ చేశారు. ఇలా పలుమార్లు దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. ఫిర్యాదు చేసినా.. ఎవరినీ పట్టుకోలేక పోయాలరని విమర్శించారు. దీంతో దొంగలకు తాళం చెవి ఇచ్చినట్లయిందని వాపోయారు. ఇప్పటికైనా పోలీసులు గస్తీ పెంచి, దొంగతనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

యాచారం: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన అమీర్‌పేట అయిలమ్మ(55), ఆమె కూతురు శోభ శుక్రవారం వ్యవసాయ పొలం నుంచి నడుచుకుంటూ గ్రామానికి వెళ్తున్న క్రమంలో సాగర్‌ రోడ్డుపై ఉన్న గేట్‌ వద్ద రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో గునుగల్‌ గేట్‌ నుంచి యాచారం వైపు బైక్‌పై వెళ్తున్న తేజరాం, ఇద్దరిని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తల్లికూతురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో నగరంలోని ఓ ప్రవేట్‌ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అయిలమ్మ ఆదివారం మృతి చెందింది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ సైదయ్య తెలిపారు.

నియామకం

ఆమనగల్లు: రాష్ట్రీయ వానరసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు ప్రభాకర్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం వానరసేన జాతీయ అధ్యక్షుడు నామ్‌రాంరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ మాట్లాడారు. దేవాలయాలు, వాటి భూముల పరిరక్షణకు పాటుపడతానని, హిందూధర్మ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.



ప్రభాకర్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాంరెడ్డి

సంక్షేమ సంఘం ద్వితీయ వార్షికోత్సవం

రాజేంద్రనగర్‌: భవానీనగర్‌ సీనియర్‌ సిటిజన్స్‌ సంక్షేమ సంఘం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర సీనియర్‌ సిటిజన్స్‌ అసోసియేషన్‌, రంగారెడ్డి అసోసియేషన్‌కి సంబంధించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్‌ రావు, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌ రెడ్డి, సత్తయ్య గౌడ్‌, అమృత రెడ్డి, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులతో కలిసి రాజేంద్రనగర్‌ మండల సీనియర్‌ సిటిజన్స్‌ సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా నర్సింహ గౌడ్‌, ఉపాధ్యక్షులుగా డి.రమేశ్‌, జాయింట్‌ సెక్రటరీగా వి.వెంకటేశ్‌, ఆర్గనైజింగ్‌ కార్యదర్శిగా గయాసూర్‌ రహమాన్‌, ప్రధాన కార్యదర్శిగా అమర్‌ సింగ్‌, కోశాధికారిగా పి.మోహన్‌ రావు, ఎగ్జిక్యూటివ్‌ కమిటీ సభ్యులుగా రామారావు, పి. జీవన్‌ దాస్‌, డి. గాంధీ, కె. నర్సింహ, బాష, లక్ష్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా వేము వందనం పరమేశ్వర్‌, సలహాదారుడిగా సత్యనారాయణ రెడ్డి, బాల్‌రాజ్‌ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, వయోవృద్ధుల కష్టాలు, వాటిని తీర్చే మార్గాలపై చర్చించారు. కార్యక్రమంలో సీనియర్‌ సిటిజన్స్‌ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్‌ సిటిజన్స్‌ నూతన సభ్యులు

రాజీకి ఇదే మంచి మార్గం



సీఐ రాజశేఖర్‌

మాడ్గుల: జాతీయ మెగా లోక్‌ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ రాజశేఖర్‌ కోరారు. ఈ నెల 21 నుంచి 30 వరకు ఆమనగల్లు కోర్టులో అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పాత కేసులు, సివిల్‌ తగాదాలు, ఆస్తి విభజన, బ్యాంకు రికవరీ, విద్యుత్‌ చౌర్యం, చెక్‌ బౌన్స్‌, డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌లో పెట్టిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీకి ఇది మంచి మార్గమని, ప్రతీకారాలకు పోకుండా.. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

పహాడీషరీఫ్‌: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పహాడీషరీఫ్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుక్కుగూడ గ్రామానికి చెందిన యంజాల శ్రీనివాస్‌(57), అతడి భార్యకు అప్పుడప్పుడు గొడవలు జరుగుతుంటాయి. దీంతో మనస్తాపం చెందిన శ్రీనివాస్‌.. ఆదివారం తెల్లవారు జామున 5 గంటలకు కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూడగా.. గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR

G.W.O.P. No. 97 OF 2023

BETWEEN:

Yaram George Reddy S/o Yaram Joji Reddy, age 68 years, Occ:Business R/o H.No.11-90, Lourdhunagar, Kondurg Mandal, Ranga Reddy District ...Petitioner

(In the matter of permission to sell the minor property of minor by name master yaram sohan reddy S/o Yaram Joseph Sudheer Reddy, aged about 9 years, Occ:Student by natural Guardian his Grandfather Yaram George Reddy)

AND

All concerned. ...RESPONDENTS

To,
All Concerned

Sir/Madam,

Whereas the petitioner has filed the above case praying the Hon'ble court to permit the petitioner to appoint as guardian for the above referred minor children and thereby permit him to sell the schedule property and the same is posted to 02.01.2024.

Now the Hon'ble court doth order any person/s who have objection or the aforesaid relief appear before it on 02.01.2024 at 10-30 A.M either in person or through advocate, failing which the case will be decided as per law.

SCHEDULE OF PROPERTY

That the plot No.613 in survey numbers 139/P, 140/P, 145, 146/P, 147/P, 150/P & 151/P an extent 165 Sq. Yards, along with constructed door number 4-4/613/A/1 situated at solipur Village, Shadnagar Municipality, Farooqnagar Mandal, Ranga Reddy District, Telangana State, stands in the name of Master Yaram Sohan Reddy bounded as :

East : 40-0' Wide Road West : Plot No.608
North : Plot No.614 South : Plot No.612

Sd/- (P.Surender Reddy, Mohd Sameeruddin)
Advocates,
Venkateshwara Colony, beside Bugga Reddy Garden, Shadnagar, Cell: 9948865778

సాక్షి క్లాసిఫైడ్స్



BUILDING FOR SALE

■ బండ్లగూడ జాగీర్‌ దానేజాస్కో స్కూల్‌ పోస్ట్‌ ఆఫీస్‌ రోడ్‌ 200 చ॥గ॥లో నిర్మించిన రెండంతస్తుల భవనం (తూర్పు - ఉత్తరం రోడ్డు). ఫోన్‌: 94402 01771, 73866 23173 [V-2184]

COMMERCIAL

■ Financial Dist. 25,000 Sft Leased Space For Sale. 6% Return. A Grade Building, Fully Furnished Must See! Loan Available Value For Money. Call: 9347576914. [H-788029]

FLAT FOR SALE

■ మల్లంపేట్‌ గ్రా॥ దుండిగల్‌ మం॥ మేడ్చల్‌-మల్కాజ్‌గిరి జి॥ 2380 చ॥ అ॥ విస్తీర్ణం 66.62 చ॥గ॥ అవిభాజ్య అవిభక్తపు వాటాతో - 3BHK ఫ్లాట్‌. ఫోన్‌: 94402 01771, 73866 23173 [V-2186]

LAND FOR SALE

■ R.R.R. రోడ్‌కి 1 కిమీ దూరంలో గ్రా॥ కోనాపురం, (మం) తుర్కపల్లి, (జిల్లా) యాదాద్రి (1.13 ఎకరా ల్యాండ్‌) వ్యవసాయ భూమి అమ్మకము కలదు. సంప్రదించండి. 9700223688 [H-793632]

PLOT FOR SALE

■ రాజధాని అమరావతి సమీపంలో తాడికొండ అడ్డరోడ్డు దగ్గర CRDA అనుమతి గల కొత్త వెంచర్‌లో ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్రదించు: 9618814456 [G-3186]

BUSINESS SERVICE



■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్‌, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్‌ ధరకు కొనబడును Ph: 9100329739. [H-798231]

BUSINESS OFFER

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TVs, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్‌ ఉన్నవారికి Spot పర్సనల్‌/ బిజినెస్‌ ఫైనాన్స్‌ సదుపాయం సంప్ర: 9100729447 [HA-3525]


HOSTEL FOR SALE

■ అన్ని సౌకర్యాలతో మంచి రన్నింగ్‌లో ఉన్న బాయ్స్‌ హాస్టల్‌ అమ్మబడును. ధర: 2,50,000/- మాత్రమే. తుక్కుగూడ, ORR దగ్గర, HYD. సంప్ర: సెల్‌: 9701961068. [K-1108691]

MACHINERY FOR SALE

■ USED రెడీమేడ్‌ చపాతి & పూరి తయారు చేయు మెషినరీ (Unit) 2 లక్షలకు అమ్మకమునకు కలదు. హైదరాబాద్‌. Ph: 7396798623 [H-793664]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Sudesh Kumar Jaiswal S/o. Gulab das jaiswal. R/o. 3-4-813/1/2, Flat 301, SVC Residency, Barkatpura, Kachiguda, Hyderabad -500027 have Changed my name to sudesh Jaiswal for all purposes [H-787867]

■ I, SAHFI MD S/o. Md. Jaleel, H.No.1-1-74/C/A/1, Mothinagar, Mahabubnagar Dist, Telangana State have Changed my name from SAHFI MD to Mohammed Abdul Shafi vide Gazette -380 Dt 30-09-2023 for all future Purposes. [H-788114]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్‌, ECIL, Hyd సంప్ర: 9849520296, 7981467036. [H-788103]

■ ఆదరణ ఓల్డేజ్‌ హోమ్‌ వృద్ధులకు బెడ్‌ పేషెంట్స్‌కు ఆయాలు నర్సులతో 24 గం॥ సర్వీస్‌ చేయబడును సింగిల్‌ రూమ్స్‌ సదుపాయం కలదు. దయానందనగర్‌ మల్కాజ్‌గిరి. Ph: 9347210490 [H-788112]



Wanted

■ ప్రయ్‌ వ్యూస్‌ కౌంటీ విల్లాస్‌ మహేశ్వరం రోడ్‌, తుక్కుగూడలో ఇంట్లో ఉండి ఇంటి, వంట పని చేయు ఆడ పని మనిషి కావలెను. జీతం+భో+వసతి కొంచెం శారీరక వైకల్యం ఉన్నా పర్వాలేదు. Ph: 9849837483 [H-788113]

■ హరేకృష్ణమూవ్‌మెంట్‌ హైదరాబాద్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18k ఫోన్‌ 9640258899 / 9640468899. [H-793662]

■ ఘట్‌కేసర్‌ సమీపాన ఉన్న ప్రముఖ ఇంజనీరింగ్‌ కాలేజీకి సెక్యూరిటీ గార్డ్స్‌, అటెండర్స్‌, స్వీపర్లు, బాత్‌రూం క్లీనర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్స్‌ కావలెను. Ph: 9849079995, 9390869409 [HA-12907]

■ అల్వాల్‌లో చిన్న కుటుంబం కొరకు ఇంటి పని వంట పని చేయుటకు నమ్మకమైన ఆడ మనిషి కావలెను. భోజనం. 9100023171 [HA-9868]

■ తెలంగాణ/AP అంతటా జిల్లాల వారీగా ఫ్రాంచైజీస్‌ ఇంచార్జ్‌ & బిజినెస్‌, మార్కెటింగ్‌ కొరకు M/F పర్సన్స్‌ కావలెను. అందరికి డైలీ సంపాదించే అవకాశం సంప్ర: 9502978957 [H-788035]

■ ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ కంపెనీ యొక్క వరంగల్‌ హైవే జనగాం దగ్గర గల DTCP అప్రూవల్‌ ప్లాట్లు అమ్ముటకు 30Nos టీం గల మార్కెటింగ్‌ ఏజెన్సీ కావలెను. మంచి కమీషన్‌ ఇవ్వబడును. Ph: 7032584555, 9515802999 [HA-3531]

EXCITING OPPORTUNITY! WE ARE HIRING! BIKERS/DELIVERY BOYS IN HYDERABAD
SALARY: UP TO 35,000/- to 45,000/-
040-41892556

■ రామకృష్ణ గ్రూప్‌ (AP & క్వాలిటీ No.1) శ్రీ మండలం ఇండ్లలో వృద్ధుల / పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని చేసే కేర్‌ టేకర్లు 12/24 గంట ఢ్యూటీకి M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21 వేల ఏజెన్సీకి 5000/- కమీషన్‌ వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలం. ఫోన్‌ 9059871122 / 9133271122. [H-787761]

■ Wanted ITI Freshers Diesel & Motor Machanic and Ele clricians Contact: 9246663777/ 9030001313/ 9290003999 [H-788109]

■ Wanted Teachers & Staff High School E/M Maths Primary-English Teacher M/F Wardens, Cleaners & Watchmen & Driver. 6300197629 [H-169631]

■ Vision 11 HIV Project Wanted Accountant Qly:B.Com/M.Com, GNM Nurse (F), Female ORW 2 posts Qly:10th @ Shapurnagar Hyd, send resumes by 20th visionorg753@gmail.com Ph:8919043372 [HA-31241]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు జోన్‌ సెంటర్స్‌

సాక్షి క్లాసిఫైడ్స్‌ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్‌	9912348016	రాజేంద్రనగర్‌	9010202372
ఎల్‌.బి.నగర్‌	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్‌	9951602997
సికింద్రాబాద్‌	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్‌	9705144457	చందానగర్‌	9010213322
అమీర్‌పేట్‌	9505507563	ఉప్పల్‌	7095250115

వివరాలకు : 6-2-248/1, సాక్షి టవర్స్‌, రోడ్‌ నెం. 1, బంజారాహిల్స్‌, హైదరాబాద్‌ - 34
Ph: 040-2325 5000, Ext : 6235 Cell : 9912225453